RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి11 పేజీలు 08 బుధవారం 25 జూన్ 2025

## తెలంగాణలో వ్యవసాయం పండుగ

# శకుని మామ, శనీశ్వరుడైన అల్లుడు



మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణలో వ్యవసాయం దండగ అనే పరిస్థితి నుంచి పండుగ అనే స్థితికి తీసుకొచ్చామని అన్నారు. తాము రైతులను కడుపులో పెట్టుకుని చూసుకుంటున్నామని తెలిపారు. తమ ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత రైతులే అని స్పష్టం చేశారు. అందుకే ఎన్ని ఇబ్బందులు ఉన్నా.. రూ.2 లక్షల రుణమాఫీ చేసి చూపించామని అన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రూ.20,600 కోట్లతో రుణమాఫీ చేశామని చెప్పారు. గతంలో వరి వేస్తే ఉరి వేసుకున్నట్లే అని కేసీఆర్ చెప్పారు.. కానీ మేము వరి వేసే రైతులను ప్రొత్సహించడంతో పాటు సన్నాలకు బోనస్ కూడా ఇచ్చామని అన్నారు. 70 లక్షల కుటుంబాలకు రైతు భరోసా పథకం వర్తింపజేసినట్లు వెల్లడించారు. 9 రోజుల్లోనే రైతుభరోసా నగదు బదిలీ చేశామని అన్నారు.ఇప్పుడు తాము నోటిఫికేషన్లు ఇచ్చి ఉద్యోగాలు భర్తీ చేస్తుంటే.. కేసులు వేసి అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఇలాంటి శకుని మామ(కేసీఆర్), శనీశ్వరుడైన అల్లుడు(హరీష్ రావు) తమను ప్రశ్నిస్తున్నారని ఎద్దేవా చేశారు.కేసీఆర్ కుట్రలతోనే తెలంగాణలో ప్రాజెక్టుల నిర్మాణాలు ఆగిపోయాయని అన్నారు. సీమాంధ్ర పాలకులతో కలిసి తెలంగాణను ఎడారి చేశారని మండిపడ్డారు. తెలంగాణ ప్రయోజనాల విషయంలో తాను ఏనాడూ రాజీపడబోనని స్పష్టం చేశారు. చంద్రబాబుతో ఉండాలనుకుంటే ఇంకా టీడీపీలోనే ఉండేవాడిని.. తెలంగాణ అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లోకి వచ్చానని చెప్పారు. తెలంగాణ కోసం ఎవరినైనా ప్రశ్నిస్తానని అన్నారు. గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చ పెడితే కేసీఆర్ వస్తారా? అని ప్రశ్నించారు.ప్రజా పాలనలో అందరూ భద్రంగా ఉండాలని చూస్తున్నాం. పదేళ్ల కేసీఆర్ పాలన.. 18 నెలల మా పాలనపై ఎక్కడికక్కడ చర్చ పెట్టండి అని సీఎం రేవంత్ సవాల్ విసిరారు.



# వామపక్ష పార్టీలు కలిసి రావాలి

మన సాక్షి గొంతుక డెస్క్ బీసీ బిల్లు ఆమోదానికి ఎంత ఆలస్యమైతే బీసీలకు అంత అన్యాయం జరుగుతుంది.. తమతో కలిసొచ్చే భావసారూప్యత ఉన్న పార్టీలు, ప్రజాసంఘాలతో కలిసి బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం.. ఐక్య ఉద్యమాలకు కలిసిరావాలి' అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ జూలై 17న నిర్వహించనున్న రైల్‌రోకోకు మద్దతును ఇవ్వాలని మంగళవారం ఆమె వామపక్ష పార్టీల నేతలను కోరారు.

# 'రైతులకు క్షమాపణ చెప్పాలి



మన సాక్షి గొంతుక డెస్క్ స్థానిక సంస్థల ఎన్నికల ముందు రైతు భరోసా పేరిట ఆడుతున్న డ్రామాలు ఆపి, 19 నెలల కాలంలో రైతన్నను అరిగోస పెట్టుకున్నందుకు కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు.నాలుగు విడతల రైతు భరోసా ఎగ్గొట్టినందుకు విజయోత్సవాలు చేస్తున్నారా? అని ప్రశ్నిస్తున్నారు. విజయోత్సవాలు చేయడం కాదు.. రైతులకు క్షమాపణలు చెప్పాలని మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యానించారు. స్థానిక సంస్థల ఎన్నికల ముందు రైతు భరోసా పేరిట ఆడుతున్న డ్రామాలు ఆపి, 19 నెలల కాలంలో రైతన్నను అరిగోస పెట్టుకున్నందుకు కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఎకరాకు 15,000 చొప్పున ఇస్తామని చెప్పి 12,000కి పరిమితం చేయడం మోసం చేయడమే అని ధ్వజమెత్తారు.''గత వానకాలం రైతు భరోసా ఎగ్గొట్టి, యాసంగిలో ఎగ్గొట్టి, ఓట్ల కోసం ఇప్పుడు విజయోత్సవాల పేరిట సంబరాలు జరపడం రైతులను మోసం చేయడమే అని మండిపడ్డారు.

# 'గెలిచే దమ్ము లేక ఫోన్ ట్యాపింగ్



మన సాక్షి గొంతుక డెస్క్ ఫోన్ ట్యాపింగ్ కేసులో మొదటి బాధితుడిని తనేనంటూ ఈటల ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు నత్తనడకన నడుస్తోందని బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. అధికారులందరూ కేసీఆర్‌కు తొత్తులుగా వ్యవహారించారని ఆరోపించారు. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు నిబంధనలు అతిక్రమించి కేసీఆర్ కోసం పనిచేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వంలో అన్ని రంగాల్లోని ప్రముఖుల ఫోన్లు ట్యాప్ చేశారని ఆరోపించారు. రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ హక్కును ఆటంకం కలిగించే హక్కు ఎవరికీ లేదని అన్నారు. సంఘవిద్రోహ శక్తులవి కాకుండా నాయకులు ఫోన్లను కేసీఆర్ ప్రభుత్వం ట్యాపింగ్ చేయడం దారుణమని ధ్వజమెత్తారు ఎంపీ ఈటల రాజేందర్.ఎన్నికల్లో గెలిచే దమ్ములేకే కేసీఆర్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేసిందని ధ్వజమెత్తారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరంపై రేవంత్ ప్రభుత్వం విచారణ కమిటీ వేసింది కానీ దర్యాప్తు వేగంగా జరగడం లేదని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.


# రైల్వే టికెట్ ఛార్జీల పెంపు



మన సాక్షి గొంతుక డెస్క్ భారతీయ రైల్వే జులై 1,2025 నుంచి కొత్త ఛార్జీల టారిఫ్‌ను అమలు చేయబోతోంది. ఈ మార్పు సాధారణ ప్రయాణికులతో పాటు సుదూర ప్రయాణం చేసే ప్రయాణికుల జేబులకు చిల్లు పెడుతుంది.

# మహారాష్ట్ర ఎన్నికల్లో ఓట్ల చోరీ

మన సాక్షి గొంతుక డెస్క్ మహారాష్ట్ర ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని, ఓట్ల దొంగతనం జరిగిందని రాహుల్ ఇటీవల ఆరోపించారు.



# తెలంగాణకు ఐఏఎస్ ఆమ్రపాలి



మన సాక్షి గొంతుక డెస్క్ ఐఏఎస్ అధికారి ఆమ్రపాలికి క్యాట్ శుభవార్త చెప్పింది. ఏపీ నుంచి తిరిగి మళ్లీ తెలంగాణకు కేటాయించింది. ఈ మేరకు మంగళవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

# తాంత్రిక విద్యల కోసం కొలిచే అమ్మవారు..వారాహి...

## పరమయోగి హర్షిత్ మహారాజ్..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ వివిధ ప్రాంతాల్లో కొన్ని దేవాలయాల్లో వరుసగా పేర్చ బడిన అమ్మవార్ల మూర్తులను చూస్తుంటాం. వారినే సప్త మాత్రికలుగా పూజిస్తాం. ఎటువంటి భయాలనైనా పారద్రోలగల శక్తి సామర్థ్యాలుఈ సప్త మాత్రికలకు ఉంటాయని భక్తుల విశ్వాసం.సప్త మాత్రికలు ఎవరు.? ఎలా ఉద్భవించారు.?బ్రాహ్మణి, వైష్టవి, మహేశ్వరి, ఇంద్రాణి, వరాహి, కౌమారి, చాముండ, నరసింహి, వినాయకీగా పిలవబడే సప్త మాత్రికల్లో ఒకరుగా వరాహ దేవి అమ్మవారిని చెబుతారు. విష్ణుమూర్తిఅవతారాల నుండి ఉద్భవించిన వారే ఈ సప్త మాత్రికలు. బ్రహ్మ నుండి బ్రాహ్మణి, విష్ణువు నుండి వైష్ణవి, పరమేశ్వరుని నుండి మహేశ్వరి, ఇంద్రుని నుండి ఇంద్రాణి, వరాహావతారం నుండి వరాహి, స్కంధ నుండి కౌమారీ, నరసింహావతారం నుండి నరసింహి, వినాయకుని నుండి వినాయకీ సప్త మాత్రికలుగా ఉద్భవించారు. వారిలోని వరాహి అవతారం ప్రత్యేకమైనది. ఆమె వరాహి దేవిగా పిలవబడుతూ, ఆ పరమేశ్వరుని క్షేత్రానికి క్షేత్ర పాలికగా కాపు కాస్తోంది. అంత ప్రత్యేకత ఉన్న ఈ వరాహి దేవి అమ్మవారి గురించిఇప్పుడు తెలుసుకుందాం.వరాహ మూర్తి అని దశావతారాల్లో విష్ణ మూర్తిని కొలుస్తుంటాం. వరాహా మూర్తిగా తన ముక్కుపై భూగోళాన్ని మోస్తున్నట్లుగా మహా విష్ణువు రూపం అందరికీ సుపరిచితమే. అయితే, వరాహిదేవి అనే పేరు మాత్రం ఇంతవరకూ ఎవ్వరూ విని ఉండరు. ఎవరీ వరాహి దేవి.? సప్త మాత్రికల్లో ఒకరుగా చెప్పబడుతున్న ఈ అమ్మవారు ఎక్కడుంది.?కాశీ క్షేత్ర పాలికే ఈ సప్తమాత్రిక..సాక్షాత్తూ పరమ శివుడు కొలువై ఉన్న కాశీ పట్టణానికి క్షేత్ర పాలికగా వరాహిదేవిని కొలుస్తారట. చాలా చోట్ల శివుడే క్షేత్ర పాలకుడుగా ఉంటాడు. కానీ, ఆ పరమ శివునికే ఈ వరాహి దేవి క్షేత్ర పాలికగా ఉందన్న మాట. కాశీ పట్టణానికే కాదు, తంజావూర్ బృహదీశ్వరాలయానికీ ఈ మాత క్షేత్ర పాలికగా కాపలా కాస్తోందట. తంజావూర్ బృహదీశ్వరాలయంలో ఈ అమ్మవారికి ప్రత్యేకంగా ఓ ఆలయం ఉంది. ఆ ఆలయంలో అమ్మ నల్లని రాతితో వరాహ ముఖంతో నిండుగా, ఉగ్రరూపంలో దర్శనమిస్తుంది. ఆ రూపాన్ని చూడాలంటే, నిజంగా పెట్టి పుట్టాలంతే అన్నట్లుగా ఉంటుంది అమ్మవారి రూపం ఇక్కడ. అలాగే, కాశీ నగరంలో అయితే, నీలి రంగులో దర్శనమిస్తుంది. వరాహ రూపంలోనే ఆరు చేతులూ శంఖు, సుదర్శన చక్రాలతో శిరస్సుపై చంద్రవంకతో ప్రశాంతంగా దర్శనమిస్తుంది. సప్త మాత్రికలందరిలోనూ ఈ అమ్మవారు అత్యంత ప్రత్యేకమట. అందుకే అమ్మను క్షేత్ర పాలిక అంటారు. చాలా శక్తివంతురాలిగా వరాహి దేవిని స్తుతిస్తారు. రాక్షసులను మట్టు పెట్టే సమయంలో ఆమె చూపిన తెగువకు చిహ్నంగానే ధైర్యసాహసాలకు ప్రతీకగా ఆమెను కొలుస్తారు.ఈ అమ్మవారిని ఎందుకు కొలుస్తారంటే....ధైర్యానికి ప్రతీకగా ఈ అమ్మను కొలుస్తారట. భారతదేశంలోనే కాదు, నేపాల్ వాసులు కూడా వరాహి దేవిని ప్రత్యేకంగా పూజిస్తారట. బుద్ధిజంలోనూ వరాహి దేవి ప్రస్థావన ఉంది. బుద్ధిజంలో వరాహి దేవిని వజ్రవరాహి, వజ్ర యోగిని అని పిలుస్తారు. ఎక్కువగా తాంత్రిక విద్యల కోసం నేపాల్ వాసులు ఈ అమ్మవారిని ప్రసన్నం చేసుకుంటారట. అయితే, చెడు కోసం వాడే తాంత్రిక విద్యలు కావట. మంచి కోసం ఉపయోగించే తాంత్రిక విద్యల కోసమే అమ్మవారిని కొన్ని ప్రత్యేక పూజలతో ప్రసన్నం చేసుకుంటారనీ తెలుస్తోంది. బెనారస్, తంజావూరుతో పాటు, ఇండియాలోని మరికొన్ని ఆలయాల్లో వారాహి దేవి విగ్రహాలు కనిపిస్తాయి. అని పరమయోగి హర్షిత్ మహారాజ్ అన్నారు.



వడ్డేపల్లి నరసింహులు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకుసంఘీభావంతెలియజేసినమాజీఎంపీపీ

గద్వాల జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 24 (మన సాక్షి గొంతిక)మల్దకల్ మండలం : మంగళవారం మల్దకల్ మండల కేంద్రానికి చెందిన బీసీ కాలనీలో వడ్డే నర్సింహులు వయసు (35)తెల్లవారుజామున అకస్మాత్తుగా గుండె నొప్పి రావడంతో మృతి చెందాడు.గద్వాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరిత తిరుపతయ్య ఆదేశానుసారం మాజీ ఎంపీపీ ఆర్.సవారమ్మ గోవిందు,వడ్డే నరసింహులు భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనోధైర్యం కల్పించారు.మృతునికి భార్య,ముగ్గురు ఆడపిల్లలు ఉన్నట్లు సమాచారం.ఈ సందర్భంలో మాజీ ఎంపీటీసీలు బోయ రాముడు,బోయ తిమ్మప్ప,ఉపసర్పంచ్ సికిన మల్దకల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమృత్ కుమార్, అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షుడు వెంకటన్న,వార్డు మెంబర్ కొండపాగు ఏసేపు,వార్డు మెంబర్ గంగన్న,మోగిలన్న,మాజీ సింగిల్ విండో డైరెక్టర్ టోక్కు చిన్నయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు రామారావు,జయపాల్,పుల్ల నాగన్న,ఆశీర్వాదం,నవీన్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## అంబేద్కర్ విగ్రహాల ధ్వంసం హేయమైన చర్య, దుర్మార్గం కొమ్ముల ప్రవీణ్ రాజ్ తీన్మార్ మల్లన్న



పుట్టపహాడ్‌లో, కనకగిరి సిరిపురంలో దుండగులు ధ్వంసం చేసిన అంబేద్కర్ విగ్రహాలు



గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 24 (మన సాక్షి)జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు అంబేద్కర్ విగ్రహాల ధ్వంసనీకి కారకులైన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి ఈరోజు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసిన కొమ్ముల ప్రవీణ్ రాజ్ మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం లను గుర్తు తెలియని వ్యక్తి ధ్వంసం చేసిన ఘటనలు వికారాబాద్ మరియు ఖమ్మం జిల్లాలో జరిగినటువంటి సంఘటన చాలా హేయమైనది మరియు దుర్మార్గమైనదిగా కొమ్ముల ప్రవీణ్ రాజ్ అన్నారు. ఈ రెండు విగ్రహాలనూ ధ్వంసానికి కారకులైన వ్యక్తులను కఠినంగా శిక్షించి జైల్లో పెట్టాలి. అదేవిధంగా ధ్వంసమైన విగ్రహాలను తొలగించి ఇవే స్థలములలో ఈ రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని ఇక్కడ రెండు కొత్త విగ్రహాలను ఏర్పాటు చేయవలసిందిగా డిమాండ్ చేశారు కొమ్ముల ప్రవీణ్ రాజ్. స్కూళ్ల తనిఖీలను ఉపాధ్యాయులకు అప్పగించొద్దు ప్రభుత్వ పాఠశాలలను తనిఖీలు చేయడానికి ఉపాధ్యాయులను తనిఖీల అధికారులుగా నియమించడం సరైనది కాదు, ఇలా వారిని తనిఖీలు అధికారులు నియమించడం ద్వారా స్కూళ్లలో పని చేస్తున్నటువంటి ఉపాధ్యాయులు గాని మరియు వర్కర్స్ గాని ఎవరు కూడా భయపడకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించే అవకాశం ఉంటుంది. అదేవిధంగా స్కూలు తనిఖీలు ఉపాధ్యాయులను నిర్మించడం ద్వారా కొందరు ఉపాధ్యాయులు కూడా తనిఖీల పేరుతో బడులకు సక్రమంగా రాకపోవడం లో జరుగుతా ఉంటుంది.మరియు విద్యార్థులకు సకాలంలో పాఠాలు బోధించడానికి ఇప్పటికే ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉన్నప్పటికీ మరి వాళ్ళని ఇలా నియమించినప్పటికీ విద్యార్థులకు పాఠాలు బోధించడానికి సమయం తక్కువ ఉంటుంది మరియు సిలబస్ పూర్తయ్యే అవకాశం కూడా తక్కువ ఉంటుంది కాబట్టి. తక్షణమే ఉపాధ్యాయుల తనిఖీల ఆర్డర్లను క్యాన్సల్ చేసి తనిఖీలు చేయడానికి రెవిన్యూ డిపార్ట్మెంట్ కి లేదా పోలీస్ డిపార్ట్మెంట్ వారికి అప్పగించాలని డిమాండ్ చేశారు కొమ్ముల ప్రవీణ్ రాజ్. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా తీన్మార్ మల్లన్న టీం కో కన్వీనర్ ర్ నీల నరసింహులు,తీన్మార్ మల్లన్న టీం కేటిదొడ్డి మండల్ అధ్యక్షులు తిరుమలేష్ పాల్గొన్నారు.



## మేఘన్న అభయ హస్తం ద్వారా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం...

ఖిల్లా ఘన్పూర్ మండల్. జూన్ 24 ( మన సాక్షి గొంతుక ): రేవల్లి మండలం బండరావిపాకుల గ్రామానికి చెందిన పుల్లాసు నరసింహ తండ్రి బాలయ్య (64 ) నిన్న సాయంత్రం అనారోగ్య సమస్యల కారణంగా చనిపోవడం జరిగింది ఈ విషయాన్ని రేవల్లి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాడాల పర్వతాలుకు తెలియజేయగా వారు ఉమ్మడి మండల ఇ న్చార్జి సత్య శిలా రెడ్డి దగ్గరికి ఈ విషయాన్ని తీసుకెళ్లగా సత్యశిలా రెడ్డి ఈ విషయాన్ని ఎం ఎల్ ఏ మెగారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఎం ఎల్ ఏ మానవతా దృక్పథం తొ స్పందించి బాధిత కుటుంబానికి మేఘన్న అభయ హస్తం ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది కార్యక్రమంలో పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ దాసు బాలస్వామి మిద్దె రాములు స్వామి గడ్డి గోవుల నిరంజన్ శీను తలారి రాజు నరేష్ గిరి వెంకటేష్ శివశంకర్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



భౌతికకాయానికి పూలమాల వేసి,నివాళులు అర్పించిన గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిబాసు హనుమంతు నాయుడు

గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 24 (మన సాక్షి గొంతుక)గద్వాల నియోజకవర్గం గట్టు మండలం కొత్తపల్లి గ్రామంలో కుర్వ ఆటో ఆంజనేయులు అనారోగ్యంతో మృతి చెందాడు... వెంటనే విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి, ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి,నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.వీరి వెంట,నూర్ పాషా,రాజు నాయుడు,నెంబర్ మల్లేష్,రామాంజనేయులు,నాగేష్,రాముడు,కిష్టప్ప,ఎల్లప్ప,డొల్ల మల్లేష్,నరసింహులు,రవిచంద్ర,కొత్తపల్లి అంజి,మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## గోపి రెడ్డి తల్లి దశ దిన కర్మ కార్యక్రమం లో పాల్గొన్న...మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

ఖిల్లా ఘనపూర్ మండల్ జూన్ 24 (మనసాక్షి గొంతుక ):వనపర్తి ఎస్ ఎల్ వి బ్యాంక్విట్ హల్ నాగవరం నందు వనపర్తి 23 వ వార్డ్ కి చెందిన కి" శే "రంగాపురం లక్ష్మి దేవమ్మ దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై చిత్ర పటానికి నివాళులర్పించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు మాజీ మంత్రి వెంట నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి, చిట్యాల రాము, యుగేందర్ రెడ్డి, తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విద్య హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి



గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 24 (మన సాక్షి గొంతుక)జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంవిద్య హక్కు చట్టం 2009 ని పటిష్టంగా అమలు చేయాలని బహుజన సమాజ్ పార్టీ గద్వాల నియోజకవర్గ అధ్యక్షులు బండారీ రాజు డిమాండ్ చేశారు, గద్వాల్ జిల్లా కేంద్రం లో కేంద్రంలోని ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రంలో గత పాలకులు విద్యను ఒక వ్యాపారంగా మార్చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ స్కూళ్లను మూసివేసే చర్యలకు గత పాలకులు పాల్పడితే,మార్పు కోసం అధికారంలోకి వచ్చామని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాలోని అన్ని ప్రవేట్ పాఠశాలలో విద్యా హక్కు చట్టం 2009 ని సక్రమంగా అమలు చేయాలన్నారు, హైకోర్టు చెప్పిన విద్య హక్కు చట్టాన్ని ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు, జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, దివ్యాంగులకు 25 శాతం, కేటాయించాలని నిబంధన ఉన్నప్పటికీ ఏ ఒక్క ప్రైవేట్ పాఠశాలలు ఈ చట్టాన్ని అమలు చేయడం లేదని ఆరోపించారు, ఈ కార్యక్రమం లో గద్వాల మండల అధ్యక్షులు గుర్రం గడ్డ శివ, ధరూర్ మండల ప్రధాన కార్యదర్శి దేవన్న, వరుణ్ పాల్గొన్నారు

## లబ్దిదారులు సకాలంలో ఇండ్లు నిర్మించుకోవాలి




స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 24, (మనసాక్షి గొంతుక) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుపరుస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని హౌసింగ్ డిఈ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం మండలంలోని తానేథార్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసదస్సులో డిఈ, ఏఈ లు లబ్దిదారులు అడిగిన సందేహాలకు సరైన సమాధానం ఇచ్చారు. ఈసందర్భంగా డిఈ మాట్లాడుతూ లబ్దిదారులు 400 నుండి 600 చదరపు అడుగులలోపు ఇళ్లు నిర్మించుకోవాలని అన్నారు. నమ్మకమైన, పూర్తి అవగాహన కలిగిన మేస్త్రిని నిర్మించుకోవాలని సూచించారు. మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన తానేథార్ పల్లి గ్రామంలో 109 ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన గడువులోపు ఇండ్లు నిర్మించుకొని బిల్లులు పొందాలని అన్నారు. ఈకార్యక్రమంలో హౌసింగ్ ఏఈ అఖిల, సందీప్, వెంకటరమణ, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో గురుకులాలలో ఉండే విద్యార్థులకు అంబులెన్స్ పెట్టండి...






( (మనసాక్షి గొంతుక) ) తెలంగాణ రాష్ట్రంలో గురుకుల పాఠశాలల్లో ఆరోగ్య పరిస్థితుల పైన ప్రతి పాఠశాలకు ఒక అంబులెన్స్ పెట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులుఅంటున్నారు.తెలంగాణ రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు ఊరి చివరలో ఉండడం వలన రాత్రిపూట సమయంలో విద్యార్థులకు ఆరోగ్య పరిస్థితులు నిమిత్య వానాకాల సమయంలో కావచ్చు ఇతరత్రా సమయ పాలనలో కావచ్చు జాగ్రత్త ఉండడానికి అంబులెన్స్ ఉండాల్సిందే అంటున్నారు. తదుపరి 108 సమయానికి రాకపోవడంతో జాగ్రత్త కోసం అంబులెన్స్ పెట్టాలంటు న్నారు.వారి స్థానిక నుండ సు దూరం విద్యార్థులకు సీట్లు రావడం వలన తల్లిదండ్రులు సరైన సమయానికి రాలేని స్థితిలో ఉన్నప్పుడు.. ఈ అంబులెన్స్ ఉంటే చాలా మంచిది అని అంటున్నారు. విద్యార్థులు రాత్రిపూట సమయంలో బాత్రూం కి వెళ్లవలసి వచ్చినప్పుడు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త కోసం అంబులెన్సులు ఉంటే చాలా మంచిది అని అంటున్నారు. అనుకోని సంఘటనలు జరిగిన ప్పుడు తొందరగా వెళ్లడానికి పనిచేస్తుంది అన్నట్టు తల్లితండ్రులు ఇతరత్రా వారు భావిస్తున్నారు.దీనికి సంబంధించిన అధికారులు విద్యా శాఖ మంత్రి కమిషనర్ వరకు దీని క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణమే గురుకుల సొసైటీలో అంబులెన్సు ఏర్పాటు చేయవల సిందిగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు.



## కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ లో విచిత్ర కేసు నమోదు....

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 24 హైదరాబాద్ కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో విచిత్ర కేసు నమోదయింది. రాములు అనే వ్యక్తి ప్యాకెట్ పాలు విరిగిపోయాయని కూకట్ పల్లి పోలీసులను ఆశ్రయించాడు. తను సూపర్ మార్కెట్ లో 2 పాల ప్యాకెట్లు తీసుకున్నానని ఒక ప్యాకెట్ కట్ చేసి వేడి చేసేందుకు ప్రయత్నించగా అవి విరిగిపోయాయని దీంతో వెంటనే తీసుకున్న దుకాణానికి వెళ్లి ప్రశ్నించగా దుకాణం యజమాని దురుసుగా ప్రవర్తించడమే కాకుండా తనకేం సంబంధం లేదంటూ దుకాణా దారు బుకాయించడంతో మనస్తాపం చెందిన రాములు కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. తన ఫిర్యాదును స్వీకరించి తనకు ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఎఫ్ ఐ ఆర్ కాపీ తనకి ఇవ్వాలని పట్టుబట్టడంతో చేసేదేమీ లేక కూకట్ పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎమ్మెల్యే పల్లా ను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు




మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. ఇటీవలే ప్రమాదవశాత్తు కింద పడి గాయపడిన జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి హాస్పిటల్లో చికిత్స పొంది హైదరాబాద్ లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా నేడు వారి నివాసానికి వెళ్లి వారిని మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి మాజీ ఎంపీపీ బంవన్ల కృష్ణంరాజు మాజీ ఎంపీటీసీల ఫోరం దూడల కనకయ్య మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కోనేటి స్వామి పర్వతం మధు ప్రసాద్ నాగిరెడ్డి వెంకట్ రెడ్డి పంజాల శ్రీధర్ గౌడ్ మహమ్మద్ ఆజాం వినయ్ కుమార్ మీసా శ్రీనివాస్ సిద్ధి రాములు గుర్రాల నర్సిరెడ్డి ఐలయ్య షబ్బీర్ కోడూరు శివకుమార్ గూడ సిద్ధారెడ్డి జూకంటి కిష్టయ్య కవ్వం కరుణాకర్ రెడ్డి పరామర్శించి ఆయన త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థించిన బచ్చన్నపేట మండలం నాయకులు

## ఫోన్ టాపింగ్ కేసులో సాక్షిగా స్టేట్ మెంట్ ఇచ్చిన ఈటెల...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 24 హైదరాబాద్ ఎంపీ ఈటెల రాజేందర్ షామీర్ పేట్ తన నివాసం నుండి సిట్ కార్యాలయానికి చేరుకున్న ఈటెల జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ లో సిట్ ముందు సాక్షిగా మాత్రమే స్టేట్ మెంట్ ఇచ్చారు. ఈటెల స్టేట్ మెంట్ ను సిట్ అధికారులు రికార్డ్ చేశారు. ఫోన్ టాపింగ్ కేసులో ఆయనతోపాటు బిజెపి పార్టీ నేత ప్రేమేందర్ రెడ్డి కూడా హాజరయ్యారు. హుజరాబాద్ ఉప ఎన్నిక సందర్భంగా ఈటల ఫోను ట్యాప్ చేశారని గతంలో ఆరోపణలు ఉన్నాయి. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఫోన్ టాపింగ్ పైన విచారణ ఇంకా ఎంతకాలం కొనసాగిస్తారని ఆయన అన్నారు. గతంలో నా వ్యక్తిగత ఫోను అనేకసార్లు ట్యాప్ చేశారని నేను నా భార్య మాట్లాడుకునే ప్రతి సంభాషణ కూడా విన్నారని ఆయన అన్నారు. కేసీఆర్ తన ఇష్టానికి పని చేసే వారిని ఉన్నత స్థాయిల్లో నియమించుకొని ఈ తతంగానికి పాల్పడ్డారని ఆయన అన్నారు. ఫోన్ టాపింగ్ వెనుక ఎవరు ఉన్నా ప్రస్తుత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఈటెల రాజేందర్ డిమాండ్ చేశారు.

## ప్రియుడి కోసం కన్న తల్లిని చంపిన పదో తరగతి బాలిక...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 24 హైదరాబాద్ జీడిమెట్ల ప్రాంతంలో తన తల్లి తన ప్రేమను వ్యతిరేకించింది అన్న కోపంతో పదో తరగతి చదువుతున్న బాలిక కన్నతల్లి పై కోపం పెంచుకుంది. ఇంస్టాగ్రాములో పరిచయమైన శివ ఆ బాలిక ప్రేమించుకున్నారు. ఇటీవల శివతో కలిసి ఆ బాలిక ఇల్లు వదిలి వెళ్ళిపోయింది. మళ్లీ తిరిగి వచ్చిన బాలిక తన తల్లిని నమ్మించి ఇంట్లో తల్లి అంజలి పూజ చేస్తున్న సమయంలో వెనుక నుండి వచ్చి తన ప్రియుడు శివ రాడ్ తో కొట్టగా ఆ బాలిక సుత్తితో దాడి చేసింది. బాలిక ప్రియుడు తమ్ముడు యశ్వంత్ పీకపై కాలు పెట్టి నలివేశాడు. ఈ ముగ్గురు కలిసి అంజలిని అతి దారుణంగా చంపేశారు. ఈ సంఘటన తెలుసుకున్న జీడిమెట్ల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ని మర్యాద పూర్వకంగా కలిసిన.. ఎన్ పి ఆర్డీ ఇండియా అంబర్వేట్ కమిటీ సభ్యులు



ఖిల్లా ఘనపూర్ మండల్ జూన్ 24(మన సాక్షి గొంతు క ): హైదరాబాద్ లో మినిస్టర్ క్వాటర్స్ లో దివ్యంగా సంక్షేమ శాఖా మంత్రి ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది ఆయనకు దివ్యంగుల సంక్షేమం అని తనకు ఉన్న పరిది లో దివ్యంగుల కి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తా నని లక్ష్మణ్ కుమార్ అన్నారు మంత్రి ని కలిసిన వారిలో ఎన్ పి ఆర్డీ ఇండియా అంబర్వేట్ కమిటీ అధ్యక్షుడు . మంద బిక్ష పతి యాదవ్ ఉపాధ్యక్షుడు సిందం నర్సింగ్ వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ల బాబు రావ్ జనరల్ సెక్రటరీ కాసా ప్రవీణ్ తదితరులు న్నారు.

## మన్యంను పరామర్శించిన ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు



గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 24 (మన సాక్షి గొంతుక)జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలో నదీ అగ్రహారం రోడ్ లో ఉన్న %ఖూచీ% హాస్పిటల్ లో అనారోగ్యంతో వైద్యం తీసుకుంటున్న ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గద్వాల్ మన్యం గత కొన్ని రోజులుగా షుగర్ తో బాధపడుతున్నారు. షుగర్ తీవ్రంగా ఉండడం వల్ల తన ఎడమ కాలుకు గాయమై మాన నందువల్ల కాలువల్ల మనిషికి ప్రాణాపాయం ఉందని డాక్టర్లు చికిత్స(ఆపరేషన్) చేసి ఎడమకాలను సగం వరకు తీసివేయడం జరిగింది. ప్రస్తుతం మన్యం హాస్పిటల్ లో బెడ్ రెస్ట్ లో ఉన్నాడు. తోటి ఎమ్మార్పీఎస్ నాయకులు, ఉద్యమకారులు కొంత ఆర్థిక సహాయము చేశారు కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఎమ్మార్పీఎస్ నాయకులు ఉద్యమకారులు ఆ కుటుంబాన్ని ఆదుకోగలరని కోరుచున్నాము.పరామర్శించిన వారిలో అశోక్, ఐజ ఆంజనేయులు, ఎస్పి హనుమంతు, గోన్పాడు కన్నా, గద్వాల్ పరుష, రంజిత్ కుమార్, వంశీ, ఏకే వెంకటన్న, గోన్పాడు ఆంజనేయులు, పాషా తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ ని కలిసిన ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాఎస్సి 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులుదాసరిరామచందర్

గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూ న్ 24 (మన సాక్షి గొంతుక)సోమవారం రోజుజోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ గారినీకలచి వినతి పత్రం ఇవ్వడం జరిగింది బెస్ట్ అవైలబుల్ స్కూల్ లలో %వా జ జ% గ్రూప్ చెందినటువంటి సీట్లను %జ% గ్రూపు వారికేటాయించాలని కలెక్టర్ గారిని కోరడం జరిగింది కలెక్టర్ గారు స్పందించి దీనిపై విచారించి ఎవరికి ఏ న్యాయం జరగాలో ప్రభుత్వంతో ఆలోచించి కచ్చితంగా ఈ గ్రూపు వారికి న్యాయం జరిగేలా చూసుకుంటానని చెప్పారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా%వా జ% 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు హెూలియ దాసరి రామ్ చందర్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు బేడ బుడగ జంగం భీమయ్య ఉద్యోగ సంఘం నాయకులు ఆకుల మన్నెంకొండ చన్నంశెట్టి కృష్ణయ్య హెూలియ దాసరి సంగం జిల్లా అధ్యక్షులు ఉప్పు అంజి జిల్లా కోశాధికారి ఉప్పు వీరేష్ టౌన్ అధ్యక్షులు కే ప్రవీణ్ సిహెచ్ వెంకటేష్ బేడ బుడగ జంగం యూత్ లీడరు బాల రంగడు కురుమన్న ఈశ్వరయ్య మద్ది జమ్మన్న బిసన్న మాల దాసరి సంఘం అధ్యక్షులు ఆంజనేయులు గుండన్న శ్రీను అంజి తదితర సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.

## మాదకద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహన సదస్సు:ఎస్సై బిజ్జ శ్రీనివాసులు




గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 24 (మన సాక్షి గొంతిక)విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ కేటీ దొడ్డి మండల పరిధిలోని నందిన్నె ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక ఎస్సై బిజ్జ శ్రీనివాసులు ఆధ్వర్యంలో మదకద్రవ్యాల వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన సదస్సును నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగ ఎస్సై శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్సై బిజ్జ శ్రీనివాసులు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని విద్యార్థి దశలోనే పిల్లలను మంచి మార్గంలో నడిపించాలని మన చుట్టూ జరుగుతున్నటువంటి కొన్ని అనైతిక కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి యువత డ్రగ్స్ గంజాయి లాంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ అని అన్నారు. మద్యం మత్తులో ఏమి చేస్తున్నామో అర్థం కాని పరిస్థితిలో ఉంటారని ఈ అలవాటున్న వ్యక్తి అనేక రోగాలకు బారిన పడతారని కాబట్టి యువకులు విద్యార్థులు ఇలాంటి చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా ఎల్లప్పుడూ మంచి మార్గంలోనే నడవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మదక ద్రవ్యతిరేక వారోత్సవాలు ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు డ్రగ్స్ వాడితే కఠిన చర్యలు ట్రాఫిక్ ఎస్సై హెల్మెంట్ లేకపోతే జరిమానా.వాహనాలు సిజ్



గద్వాల జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 24 (మనస్సాక్షి గొంతుక)గద్వాల పట్టణం గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మంగళవారం గద్వాల పట్టణ కేంద్రంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయ పరిధిలో ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు ఆధ్వర్యంలో మాదక ద్రవ్య వ్యతిరేక వారోత్సవాల్లో భాగంగా వాహన తనికి నిర్వహించి వాహనదారుల చేత ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు మాట్లాడుతూ.. డ్రగ్స్ వాడకంతో జీవితం, ఆరోగ్యం, ఆర్థిక పరిస్థితులు తీవ్రంగా దెబ్బతింటాయని, యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. డ్రగ్స్ దూరంగా ఉంచాలన్న సంకల్పంతో సమాజం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పొగకు, కైని,గుట్కా వంటి పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.మాదక ద్రవ్యాలు తీసుకో వడం వల్ల భవిష్యత్ సర్వనాశనమవుతుం దన్నారు.మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాడాలని, మాదక ద్రవ్యాల రహిత సమాజం ఏర్పాటుకు కృషి చేయాలని అని అన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్కు అలవాటుపడుతున్నా

## ప్రాథమికోన్నత పాఠశాలలో గ్లాసులు ప్లేట్లు వితరణ




మన సాక్షి గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి మంద అశోక్ మధిర మండలం అంబారుపేట ప్రాథమికొన్నత పాఠశాలకు భోజనం ప్లేట్లు, గ్లాసులు వితరణ చేసిన దంతాల శ్రీనివాసరావు, సునీత దంపతులు అంబారుపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు గ్రామస్తులు దంతాల శ్రీనివాసరావు సునీత దంపతుల కుమారుడైన దేవ ఉమేష్ జన్మదినం సందర్భంగా 3500 రూపాయలు విలువ గల ప్లేట్లు, గ్లాసులు వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, పాఠశాల ఏ ఏ పి చైర్ పర్సన్, దంతాల శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.హెడ్మాస్టరు పోతినేని రాజేష్మహమ్మద్ చాంద్ బేగం దుద్దుకూరి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి కార్యాలయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర కార్మిక మరియు మైనింగ్ శాఖ మంత్రి



గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ 24 (మన సాక్షి గొంతుక)డా. వివేక్ వెంకటస్వామి హనుమంత్ గారి ఆహ్వానం మేరకు హైదరాబాదులోని కొంపల్లి ప్రాంతంలో మైనంపల్లి హనుమంత్ నివాసానికి మర్యాదపూర్వకంగా వెళ్లి కలిసారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు మరియు మైనంపల్లి హనుమంత్ స్నేహపూర్వకంగా భేటీ అయ్యి, సామాజిక, రాజకీయ అంశాలపై ఆత్మీయంగా చర్చించారు. సమావేశం లో కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొనడం జరిగింది.మంత్రి కార్యాలయం

మన సాక్షి
గొంతుక
బుధవారం 25
జూన్ 2025



## గుర్రంపోడు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను ఆకస్మిక తనిఖీలు చేసిన సీఈవో అరుంధతి

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపోడు రెసిడెన్షియల్ మోడ్ లో వుండే కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో వుండే విద్యార్థులు లు 24/7 (24గంటలు /7రోజులు) హాస్టల్ లో వుంటారు కాబట్టి బాగా చదువు కొని ప్రయోజకులు కావాలని, బాలికసాధికారత సాధించి ఆర్థిక అవసరాలకోసం ఎవరిపైన ఆధారపడకుండా స్వశక్తి ని నమ్ముకోవాలని సూచించారు. విద్యార్థుల పఠన నైపుణ్యం ను పరీక్షించారు, అందరు విద్యార్థులు కనీస సామర్థ్య%శీ% లు సాధించే విధంగా టీచర్స్ ప్రణాళిక బద్దంగా బోదించాలని సూచించారు.వంటవారు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ సుచి శుభ్రం అయిన వాతావరణం లో వంట వండి వడ్డించాలని చెప్పారు. వంట వారు నిర్లక్ష్యం వహించి ఆహారం కలుషితం అయి విద్యార్థులకు ఇబ్బంది కలిగితే ఉపేక్షించేది లేదు అని హెచ్చరించారు. ఏ ఎన్ ఎం, స్వీపర్స్ సహాయం తో పాఠశాల ఆవరణలో పరిశుభ్రత ఉండెలా చేయాలనీ, సీజనల్ జబ్బుల పట్ల అప్రమత్తం గా ఉండాలని సూచించారు. కొత్తగా చేరే విద్యార్థులు భయందోలనలకు గురి కాకుండా సిబ్బంది ఒక స్నేహపూర్వక వాతావరణం కలిగించాలని సూచించారు. డ్యూటీ టీచర్స్ విద్యార్థులకు సంబందించిన పాఠశాల హాస్టల్ కు చెందిన అన్ని విషయాలలో అప్రమత్తం గా ఉండాలని సూచించారు.కేర్ టేకర్ ప్రతి రోజు ఉదయం సాయంత్రం స్టడీ హావర్స్ నిర్వహించాలని సూచించారు. రెండు హాస్టల్ ల సిబ్బంది సమయపాలన పాటించి జాబ్ చార్ట్ ఫాలో కావాలని సూచించారు.పాఠశాల ప్రత్యేక అధికారిణి డి. విజయశ్రీ, సిబ్బంది రాధ, సులోచన,కవిత, ఉమాదేవి, ధనలక్ష్మి, నెహాదీప్తి,నీలవేణి, జ్యోతి, %స్త్రఎంస్త్రష్ట్ర% కేర్ టేకర్ స్వాతి, ప్రమీల, బోధనేతర సిబ్బంది వున్నారు.

## అంగరంగ వైభవంగా జెండా పండుగ జరపాలి





మన సాక్షి గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి మంద అశోక్ చింతకాని మండలం ఎమ్మార్పీఎస్ మండల కమిటీ సమీక్ష సమావేశం లచ్చగూడెంలో నిర్వహించడం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి రవీంద్ర మాదిగ అధ్యక్షత వహించగా.ముఖ్య అతిథిగా జిల్లా ఇంచార్జ్ కందికట్ల విజయ మాదిగ మాట్లాడుతూ.చింతకాని మండలంలో అన్ని గ్రామాల్లో తక్షణమే గ్రామ కమిటీలు నిర్వహణ చేయాలని, అలాగే ఎమ్మార్పీఎస్ గద్దెలు లేని గ్రామాలను తక్షణమే గుర్తించి గద్దెల నిర్మాణం 100% పూర్తి చేసి జూలై 7న వర్గీకరణ సాధించుకున్న తర్వాత కృష్ణ మాదిగ పోరాట ఫలితానికి, ఎమ్మార్పీఎస్ విజయోత్సవానికి సంకేతంగా జూలై 7న ప్రతి గ్రామంలో జెండా ఆవిష్కరణలు మరియు కృష్ణ మాదిగ పుట్టినరోజును అంగరంగ వైభవంగా జరపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిర్రా ఉపేందర్, మండల ఎం ఎస్ పి అధ్యక్షుడు కట్టా వెంకటేశ్వర్లు ఎరుకల, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు చాట్ల రాజేష్ మాదిగ, వేర్పుల హరికృష్ణ, కుక్కల దిలీప్, కుక్కల శ్రీకాంత్, తుంగ ఆదం, జలపల్లి మధు, పగిడిపల్లి నాగేశ్వరరావు, గద్దల మహేష్, పగిడపల్లి శివ, గుర్రం రాజేష్ సంపంగి బాలకృష్ణ గుండె జాని, పల్లె పోగు వెంకటేశ్వర్లు కొల్లి నాగయ్య, తుంగ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## దొంతాన్ పల్లిలో శమ మొబైల్ షాప్ ను ప్రారంభించిన బిజెపి నాయకులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి శంకర్పల్లి మండల పరిధిలోని దొంతన్ పల్లి గ్రామంలో మంగళవారం శమ మొబైల్ షాపును మాజీ ఎంపీపీ నరసింహ, సీనియర్ నాయకుడు భయానంద్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ దుకాణానికి వచ్చే కస్టమర్లకు నాణ్యమైన సెల్ ఫోన్లను తక్కువ ధరకే విక్రయించాలని అన్నారు. షాపు యజమానులు మొఘల్, అబ్దుల్ హక్ లను వారు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. బిజెపి నాయకులను షాపు యజమానులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు సుధాకర్, విట్టల్, ప్రతాపరెడ్డి, నర్సింలు, సామయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా సంబరాల సిగ్గు సిగ్గు.. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి..




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 24 హైదరాబాద్ బిఆర్ఎస్ హయంలో 11 సార్లు రైతుబంధు ఇచ్చామని కానీ ఎప్పుడూ ఇంత హంగామా చేయలేదని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. రైతు సంబరాలు దేనికి చేస్తున్నారని ఆయన కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించారు. కల్లాల్లో వడ్లు నానబెట్టినందుకా నాలుగు విడతలు రైతుబంధు ఎగ్గొట్టి ఎన్నికల ముందు ఇచ్చినందుకా నదుల నీళ్లను ఉన్న ప్రాజెక్టులు ఉపయోగించి రైతులకు నీళ్లు ఇవ్వకుండా వారిని అప్పులపాలు చేసినందుకు సంబరాలు చేసుకుంటున్నారా అని ఆయన కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించారు.మీరు ఇచ్చిన దానికి సంబరాలు చేసుకోవాలా రాష్ట్ర వ్యాప్తంగా వడ్లు కొనకా వర్షాల్లో వడ్లు తడిసి రైతులు బాధ పడ్డప్పుడు మీరు ఎక్కడ పోయారని ఆయన ప్రశ్నించారు.

## జులై 7 న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా చేయాలి.



మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని గొల్లూరు మరియు దుబ్బచర్ల గ్రామాలలో మాదిగ చైతన్య సమావేశాలలో ఎమ్మార్పీఎస్ మండల్ ఇన్చార్జి బక్కని రవి మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది రవి మాదిగ మాట్లాడుతూ... కులాలుగా చైతన్యం కావాలి - సమూహంగా ఏకం కావాలి.ఎమ్మార్పీఎస్ ఉద్యమం అట్టడుగు వర్గాలకు కేంద్రబిందువు.జాతిని నడిపించాం.. గెలిపించాం ఇగ సమాజాన్ని నడిపిద్దాం.. రాజకీయ చైతన్యాన్ని నింపుతూ అన్ని వర్గాల హక్కుల కోసం ఉద్యమిద్దాం.ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ.ఈ దేశ కుల వ్యవస్థలో అణగారిపోయిన కులాలన్ని ఏ కులానికి ఆ కులం సామాజిక చైతన్యమై అంతిమంగా మహాజన సమూహంగా అన్ని కులాలు ఏకం కావాల్సిన అవసరం ఉందని ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ అన్నారు మహేశ్వరం మండల పరిధిలోని గొల్లూరు, దుబ్బచర్ల గ్రామాల్లో మాదిగల చైతన్య సమావేశాలు ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి బక్కని రవి మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు రావుగళ్ళ బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ల నరసింహ మాదిగ, ఎంఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చెడుపల్లి రఘువరన్ మాదిగ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న "రాగల్ల ఉపేందర్ మాదిగ" మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ మొదలుపెట్టిన ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రభావం అన్ని అణగారిన కులాల్లో సామాజిక చైతన్యానికి రగిలించిందని అన్నారు. ప్రతి కులం తమ అస్తిత్వాన్ని చాటుకోవడానికి సంఘాల ఏర్పాటు చేసుకొని పోరాట బాటలోకి వచ్చాయని అన్నారు.వారికి కావాల్సినంత ప్రోత్సాహాన్ని సహకారాన్ని మందకృష్ణ మాదిగ అందించారు. అందువల్ల ఎమ్మార్పీఎస్ ఉద్యమం కేవలం మాదిగల ప్రయోజనాల వరకే పరిమితం కాకుండా అన్ని అణగారిన కులాల సంక్షేమం కోసం కృషి చేసిందని అన్నారు. అందులో భాగంగానే ఆరోగ్యశ్రీ, ఆసరా పెన్షన్లు, రేషన్ బియ్యం పెంపు,తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు, మహిళల కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు మొదలైనవి ఎమ్మార్పీఎస్ పోరాడి సాధించిందని అన్నారు. ఈ ఫలితాల అన్ని వర్గాలు పొందుతున్నారని అన్నారు.అందువల్ల సమస్త అణగారిన కులాలకు కేంద్ర బిందువుగా ఎమ్మార్పీఎస్ నిలుస్తుందని అన్నారు.మూడు దశాబ్దాలుగా ప్రజల గొంతుకగా అలుపెరుగని పోరాటాలు చేస్తూ ప్రజల హృదయాల్లో నేటికి సజీవంగా బ్రతికున్న ఏకైన ఉద్యమం ఎమ్మార్పీఎస్ ఉద్యమం అని, పోరాటాల ద్వారా జాతిని నడిపించాం.. గెలిపించాం, ఇగ సమాజాన్ని నడిపిద్దాం.. రాజకీయ చైతన్యాన్ని నింపుతూ అన్ని వర్గాల హక్కుల కోసం ఉద్యమిద్దామని, అందుకు నిర్మాణాత్మకంగా బలపడి పీడింపబడుతున్న వర్గం పక్షాన అసమానతలు లేని నూతన సమాజ నిర్మాణమే లక్ష్యంగా దేశవ్యాప్త ఉద్యమంతో ముందుకు సాగుదామని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అణగారిన కులాలన్ని ఏ కులానికి ఆ కులం చైతనమై మందకృష్ణ మాదిగ నేతృత్వంలో మహజనులుగా ఏకమై తెలంగాణ రాజకీయల్లో మూడో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆ దిశగా అన్ని కులాలు ఆలోచించాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ పోరాటం విజయం సాధించిన నేపథ్యంలో జూలై 7న జరుగు ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్ని అన్ని గ్రామాల్లో అన్ని కులాల సమక్షంలో పెద్ద ఎత్తున జరుపుకోవాలని, ఉద్యమానికి సహకరించిన ప్రతి వ్యక్తికి కృతజ్ఞతగాసన్మానించుకోవాలనిపిలుపునిచ్చారు.ఎమ్మార్పీఎస్ దుబ్బచర్ల గ్రామ కమిటీ. గ్రామ అధ్యక్షులు: ఎర్ర శ్రీధర్ మాదిగ ఉపాధ్యక్షులు:- నడ్డి అరవింద్ మాదిగ ఎర్ర రాజు మాదిగ ప్రధాన కార్యదర్శి: పోట్టగళ్ళ జయరాజు మాదిగకార్యదర్శి:- నరసింహ మాదిగసహాయ కార్యదర్శి: నడ్డి నరేష్ మాదిగ ప్రచార కార్యదర్శి:జుట్టు రమేష్ మాదిగ కోశాధికారి: అంబేద్కర్ మాదిగసలహాదారులు:- ఎర్ర జగన్ మాదిగ, పోట్టగల శేఖర్ మాదిగ ఎంఎస్ఎఫ్ గ్రామ కమిటీఅధ్యక్షులు :- నడ్డి సాయికుమార్ మాదిగ ఉపాధ్యక్షులు:- పోట్టగల్ల రాజేష్ మాదిగ ప్రధాన కార్యదర్శి: గాదేకాటి మధు మాదిగకార్యదర్శి : బన్నీ మాదిగ ఎం వై ఎస్ యువసేన కమిటీఅధ్యక్షులు:- నడ్డి శామ్యూల్ రాజు మాదిగ ఉపాధ్యక్షులు:- పొట్టగల రాజేష్ మాదిగ ప్రధాన కార్యదర్శి: నడ్డి సురేష్ మాదిగ ఎమ్మెస్ పి కమిటీఅధ్యక్షులు:- నడ్డి గోపాల్ మాదిగ ఉపాధ్యక్షులు:- జె. రమేష్ మాదిగ మరియు అనుబంధ విభాగాల కమిటీలను ఎన్నుకోవడం జరిగింది.

## పచ్చదనంతోనే పర్యావరణ సమతుల్యం:

### రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యుడు బసగళ్ల రాములు గౌడ్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి మొక్కలు పెంచడం ద్వారా ఏర్పడే పచ్చదనంతోనే పర్యావరణ సమతుల్యత సాధ్యమని రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యుడు బసగళ్ల రాములు గౌడ్ అన్నారు. భారతీయ జన సంఘ్ వ్యవస్థాప కుడు శ్యాం ప్రసాద్ మఖర్జీ వర్ధంతి (బలిదాన్ దివస్) పీఎం మోదీ అమ్మకు వందనం కార్యక్రమాన్ని పురస్కరించుకుని మంగళవారం శంకర్‌పల్లి మండల పరిధిలోని




మాసానిగూడ, మోకిల తండా గ్రామాలలో భాజపా నాయకులు మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా శ్యామాప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింలు, భయానంద్, కిషన్ నాయక్, సుబ్యా నాయక్, పార్టీ అధ్యక్షులు ప్రవీణ్, వేణు, విజయ్, శ్రీహరి, ప్రశాంత్, విష్ణు, మహేందర్, భరత్, నర్సింలు, సాయి, శీను, హరి గౌడ్, సుగుణాకర్ రావు, నాగిరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, మహిపాల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, సత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాభివృద్ధికి గ్రంథాలయ భవనం రూపురేఖలు

### పాపిరెడ్డిగూడలో లైబ్రరీ భవన స్లాబ్ పనులకు శుభారంభం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో నిర్మాణం వేగంగా కొనసాగుతోంది

షాద్ నగర్, జూన్ 24 (మన సాక్షి గొంతుక ప్రతినిధి)పాపిరెడ్డిగూడ గ్రామ అభివృద్ధి దిశగా మరో కీలక అడుగు పడింది. గ్రామంలో నిర్మాణంలో ఉన్న గ్రంథాలయ (లైబ్రరీ) భవనానికి సోమవారం స్లాబ్ వేసే పనులకు ప్రారంభం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ విశాల్ శ్రవణ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పునాది కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్య ప్రాధాన్యత ఉన్న ప్రతి గ్రామానికి లైబ్రరీ అవసరం. పాపిరెడ్డిగూడ విద్యార్థులకు ఇది ఓ గేట్‌వే అవుతుంది. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో ఇది త్వరలో పూర్తవుతుంది. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి," అని పేర్కొన్నారు.గ్రంథాలయం పూర్తయిన తరువాత విద్యార్థులకు చదువుపై ఆసక్తి పెరగడంతో పాటు పోటీ పరీక్షలపై దృష్టి సారించే అవకాశముంటుందన్న ఆశాభావం వ్యక్తమైంది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివయ్య, కాంగ్రెస్ పార్టీ మహిళా నేత రాణి, యువ నేతలు శ్రవణ్ రెడ్డి, కృష్ణ రెడ్డి, శంకరయ్య, కుమ్మరి శ్రీను, బాలరాజు, ప్రాథమిక, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయని, త్వరలోనే ఈ లైబ్రరీ భవనం పూర్తవుతుందని నిర్వాహకులు తెలిపారు. పాఠకుల కోసం ప్రత్యేకంగా పుస్తకాలు, సమాచారం కేంద్రాలుగా మలచే ప్రయత్నం కూడా ఉందని సమాచారం.



## గంజాయి మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు



మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూన్ 24.రామకృష్ణాపూర్ లోని తవక్కల్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గంజాయి, మత్తుపదార్థాలపై డబ్ల్యూ ఎస్ ఐ లలిత మంగళవారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పట్టణ రెండవ లలిత మాట్లాడుతూ... ప్రతి ఒక్క విద్యార్థి, విద్యార్థి దశనుండే మత్తుపదార్థాల వలన ఏర్పడే దుష్పలితాల కోసం తెలుసుకోవాలనీ పిలుపునిచ్చారు.మత్తుపదార్థాల బారినపడకుండా తల్లితండ్రులు వారి పిల్లలపట్ల డేగ కన్ను వేసి ఉంచాలని కోరారు. యువత చెడు వ్యసనాలతో పెడదారి పట్టకుండా స్వీయనియంత్రణ కలిగి ఉండాలన్నారు. విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, పోటీలు నిర్వహించారు."మాదక ద్రవ్యాలు వాడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు" అను నినాదం ప్రతి ఒక్కరి మనస్సులో భద్రంగా నిలిచిపోవాలనీ, రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరు గంజాయి, డ్రగ్స్, మత్తుపదార్థాలను సేవించడం లేదా అమ్మడం లాంటి చట్టవ్యతిరేక పనులు చేయవద్దని విజ్ఞప్తి చేసారు. పోలీసులు ఉన్నదే ప్రజారక్షణ కోసమని, అదేవిధంగా ప్రజలు కూడ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పనులు చెయ్యకుండా పోలీసులకు సహకరించాలనీ అన్నారు.ప్రజారక్షణలో భాగంగా రామకృష్ణాపూర్ పట్టణంలో ప్రతిరోజు గంజాయి, మత్తుపదార్థాల నియంత్రణ కోసం పలు అవగాహనా కార్యక్రమాలు చేపట్టి ప్రజలను యువతను చైతన్యవ%శీ%తులను చేస్తూ వారిని గంజాయి ఇతర మత్తుపదార్థాల బారినపడకుండా చూస్తున్నామనీ తెలిపారు. గంజాయి సేవించేవారిని అలాగే అమ్మే వ్యక్తులను గుర్తించి వారి మీద చట్టపర%శీ%గా కేసులు నమోదు చేసి జైలుకు పంపుతున్నామనిఅన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ వెంకన్న, హెడ్ కానిస్టేబుల్ సత్తయ్య, బ్లూ కోల్ట్ సిబ్బంది సురేష్, సునీల్ తవక్కల్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జూలై 9న జరిగే సమ్మెను జయప్రదం చేయాలి




మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూన్ 24.కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను నిలుపుదల చేయాలని సింగరేణి పరిరక్షణకు కొత్త గనులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు శ్రీరాంపూర్ బ్రాంచ్ అధ్యక్షులు గుల్ల బాలాజీ ఆధ్వర్యంలో మంగళవారం జనరల్ మేనేజర్ శ్రీనివాస్ కి సమ్మె నోటీసు అందజేశారు. అనంతరం గుల్ల బాలాజీ మాట్లాడుతూ... సింగరేణిలో జూలై 9న జరుప తలపెట్టిన సమ్మె ను సంపూర్ణంగా జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ చర్యలు సింగరేణికి శాపంగా మారాయని సింగరేణిని కాపాడుకోవడానికి సమ్మె చేయక తప్పడం లేదన్నారు . ప్రభుత్వరంగ సంస్థలను కాపాడుకోవాలని కార్మికులను కట్టు బానిసలుగా మార్చనున్న ఈ లేబర్ కోర్డులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కస్తూరి చంద్రశేఖర్, చీఫ్ ఆర్గనైజర్ వెంగళ శ్రీనివాస్, బ్రాంచ్ నాయకులు పెరుక సదానందం, తోడే సుధాకర్, సిరికొండ శ్రీనివాస్, బోదకుంట శంకర్, బొజ్జ నవీన్, గుపెల్లి కృష్ణ, వెంకట్ రెడ్డి ,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# బలమైన భవిష్యత్తుకు బాసటగా విద్యా దానం

శంషాబాద్ జూన్ 24 (మన సాక్షి గొంతుక)సుల్తాన్‌పల్లివిద్యార్థుల అభ్యాసం మరింత మెరుగుపడాలని ఆశిస్తూ, సుల్తాన్‌పల్లి గ్రామంలో ఆదివారం గొప్ప సేవా కార్యక్రమం నిర్వహించారు.మాజీ వార్డు సభ్యుడు కె. వీరచారి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు



చదువుతున్న విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వీరచారి మాట్లాడుతూ పిల్లలు బాగా చదువుకోవాలి, ఉన్నత విద్యను సాధించాలి. భవిష్యత్తులో ఈ గ్రామం నుంచి ఐఏఎస్, ఐపీస్ అధికారులు రావాలని ఆశిస్తున్నా. చదువే మార్గం, విద్యే మార్పు" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు ఎం.కృష్ణ, స్కూల్ ప్రిన్సిపాల్ గణేష్ సార్, చెరుకు దేవేందర్, పి. మహేష్ గౌడ్, ఇక్బాల్, కె. శ్రీకాంత్ యాదవ్, ఎం. శ్రీను, బల్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.విద్యార్థులు సంతోషంతో నోట్‌బుక్స్, పెన్నులు స్వీకరించారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు. గ్రామస్థులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలా విద్యార్థులను ప్రోత్సహించడం మంచి విషయంలో పెట్టిన మొదటి మెట్టు. ఇది అభినందనీయ చర్య" అని ప్రశంసించారు.

## తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో
## వ్యవసాయం దండుగ కాదు..పండుగ

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి

మంద అశోక్ బోనకల్ మండల కేంద్రంలోని రైతు వేదిక నందు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు అధ్యక్షతన. మధిర ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో రైతు విజయోత్సవ సంబరాలు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొనడం జరిగింది.9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద నిధులు రైతుల ఖాతాలో విడుదల చేసిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని మండలంలోని రైతులు మరియు పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి




ఎనుముల రేవంత్ రెడ్డిలి ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టివిక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం చేసి, స్వీట్ పంచి టపాసులు కాల్చారు. అనంతరం రైతులందరు ప్రజా ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తంచేశారు.ఈ సందర్భంగా ఆత్మ కమిటీ చైర్మన్ రామ కోటేశ్వరరావు మండల అధ్యక్షుడు దుర్గారావు మాట్లాడుతూ కేవలం18 నెలల్లో రైతు రుణమాఫీ,రైతు భరోసా,రైతు బోనస్లు అందించిన ఏకైక ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు మండల నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు చోప్పకట్లపాలెం మాజీ సర్పంచ్ సుబ్బారావు. పాసంగలపాటి కోటేశ్వరరావు బోనకల్ గ్రామ శాఖ అధ్యక్షుడు తోటపల్లి స్వామి గోవిందపురం ( ఏ) గ్రామ శాఖ అధ్యక్షుడు భాగం పాపారావు.మహిళ కాంగ్రెస్ జిల్లా సెక్రటరీ ఆదిలక్ష్మి మరిదు శ్రీను జెట్టం పుల్లయ్య అంతోటి వెంకటేశ్వర్లు సత్యనారాయణ వెంకన్న వట్టి కోటి రామకృష్ణ లక్ష్మీనారాయణ వివిధ హోదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.








# రైతు భరోసా అంశంపై రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్

ముస్తాబాద్ మన సాక్షి గుంతక ప్రతినిధి

ముస్తాబాద్ పట్టణ కేంద్రంలోని రైతు వేదిక లో గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి " రైతు భరోసా" అంశముపై రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముస్తాబాద్ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి మరియు మండల నాయకులు రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసాలో రంగారెడ్డిని పక్కన పెట్టారా..?

నిరవధిక దీక్షకు సిద్ధమన్న బీఆర్ఎస్ యువ నాయకుడు పి. కార్తీక్ రెడ్డి
రైతుల హక్కుల కోసం ఉద్యమానికి బస్సు స్టార్ట్ చేసిన కార్తీక్

మన సాక్షి గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూన్ 24:రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు జమ చేశామని గొప్పగా ప్రచారం చేసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం... అదే ఊపులో రంగారెడ్డి జిల్లా రైతులను పూర్తిగా పక్కన



పెట్టడంపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు బీఆర్ఎస్ యువ నాయకుడు పట్లోల్ల కార్తీక్ రెడ్డి.మిగిలిన జిల్లాలన్నింటికి రైతు భరోసా అందిస్తూనే, రంగారెడ్డి జిల్లాలో యాసంగి పంటల రైతులకు నిధులు ఇవ్వకుండా ప్రభుత్వం వివక్ష చూపడం సరికాదన్నారు. "ఇది తక్కువ చూపు కాదు... ఇది రైతును అవమానించడమే. ఇది మా జిల్లా రైతుల హక్కులను తుంచివేయడమే" అని మండిపడ్డారు.రంగారెడ్డి జిల్లా తెలంగాణ రాష్ట్రానికి ఆర్థిక వెన్నెముక. ఇక్కడి రైతుల త్యాగాలతోనే రాష్ట్రానికి ఆదాయ వనరులు లభించాయి. అలాంటి రైతులను పక్కన పెట్టడం అత్యంత దుర్మార్గం" అని కార్తీక్ పేర్కొన్నారు.ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని రైతులు కూడా వ్యవసాయం చేస్తారని గుర్తుచేస్తూ, అలాంటి వారిని రైతుగా గుర్తించకపోవడం అన్యాయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల మధ్య తేడాలు తేవడమేంటని ప్రశ్నించారు."రేపు సాయంత్రం లోగా రంగారెడ్డి జిల్లా రైతుల ఖాతాల్లో భరోసా నిధులు జమ చేయకపోతే నేను నిరవధిక నిరాహార దీక్షకు దిగుతాను. ఇది నా వ్యక్తిగత పోరాటం కాదు. మా జిల్లాలోని లక్షలాది మంది రైతుల గుండె గుళిక ఇది" అని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులను హెచ్చరిస్తూ, వెంటనే రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతుల హక్కుల కోసం అవసరమైతే పోరాటం మరింత ఉధృతమవుతుందని హెచ్చరించారు.



# రైతు వేదికలపై సీఎంరేవంత్‌ప్రత్యక్షం

కేశంపేటలో విజృంభించిన రైతు భరోసా సంబరాలు
వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం సందేశం %-% రైతుల హర్షధ్వానాలు
కేశంపేట, జూన్ 24(మన సాక్షి గొంతుక ప్రతినిధి):

రైతుల సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన రైతు భరోసా పథకం విజయోత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా సందడి చేశాయి. సోమవారం హైదరాబాద్‌లోని డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయ ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించగా, ఆల్వాల్ రైతు వేదిక సహా వివిధ మండలాల్లో వీడియో కాన్ఫరెన్స్‌ల రూపంలో ప్రత్యక్ష ప్రసారం చేశారు.ఈ సందర్భంగా కేశంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారిణి శిరీష, నేతలు సురేష్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఆనంద్, అనసూయ, గోపాల్, సుదర్శన్, రూప నాయక్, కిషన్ నాయక్, కృష్ణయ్య తదితరులు పాల్గొని, సీఎం ప్రసంగాన్ని వీడియో ద్వారా ఆలకించారు.రైతు సంక్షేమాన్ని ముఖ్యమైన కర్తవ్యంగా తీసుకున్న ప్రభుత్వానికి ఈ విధంగా గ్రామ స్థాయిలోనూ, మండల స్థాయిలోనూ విపరీతమైన స్పందన లభించడాన్ని విశిష్టంగా పేర్కొన్నారు. కార్యక్రమం అంతటా రైతుల ఉత్సాహం, సీఎం పట్ల కృతజ్ఞతాభివ్యక్తులు కదలికలుగా మారాయి.

# కేఎల్‌ఆర్ కృషితో భరోసా నిధులు జమ

సీఎం రేవంత్‌కు రైతుల ధన్యవాదాలు:ఇమ్మడి ప్రవీణ్ పటేల్
మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే కేఎల్‌ఆర్ కృషితో మహేశ్వరం మండల రైతులకు రైతు భరోసా నిధులు జమ కావడం పట్ల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి మహేశ్వరం మండల రైతుల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.ఇమ్మడి ప్రవీణ్ పటేల్‌మండల అధ్యక్షుడు,కిసాన్ కాంగ్రెస్‌మహేశ్వరం మండలం.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి ప్రత్యేక



కృతజ్ఞతలు.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 9,000 కోట్ల రూపాయల రైతు భరోసా నిధులను కేవలం తొమ్మిది రోజుల వ్యవధిలో రాష్ట్ర రైతుల ఖాతాల్లో జమచేసిన ప్రజా ప్రభుత్వానికి రాష్ట్ర రైతాంగం తరఫున అభినందనలు తెలియజేశారు.

# రైతు భరోసాతో చిరునవ్వులు పూశాయి

కేశంపేట రైతు సంబరాల్లో జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డిసీఎం ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకంరైతుల కోసం కృషి చేస్తున్న నాయకత్వానికి కృతజ్ఞతలు

కేశంపేట, జూన్ 24(మన సాక్షి గొంతుక ప్రతినిధి)రైతుల కష్టాన్ని అర్థం చేసుకుని, వారిని భరోసా కలిగించే విధంగా ప్రభుత్వం చేస్తున్న పనితీరు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కేశంపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించిన రైతు భరోసా వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.



"రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా మారింది. ప్రతి రైతు ఇంట్లో వెలుగు నింపేలా రైతు భరోసా పథకం అమలవుతోంది," అని విశాల శ్రవణ్ రెడ్డి అభిప్రాయపడ్డారు."వేలాది ఎకరాల్లో సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వ పథకాలు భరోసా ఇస్తున్నాయి. పేద రైతులను అండగా నిలబెట్టి, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తోంది ఈ ప్రభుత్వం. రైతు హక్కుల పక్షాన నిలిచే నాయకత్వాన్ని అభినందించాలి" అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు అనసూయమ్మ, గూడ వీరేష్, గుండె రాణి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, ఎస్సీ, ఎస్టీ సెల్ అధ్యక్షులు, పలువురు కార్యకర్తలు, ప్రజలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రైతు భరోసా వేడుకల్లో ఉత్సాహంగా భాగస్వాములయ్యారు.



# ఓఆర్ఆర్ రైతులకు భరోసా నిధులు పోరాటానికి న్యాయం:మాజీ మంత్రి మహేశ్వరంఎమ్మెల్యేసబితాఇంద్రారెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం,జూన్ 24: (చిక్కిరి శ్రీకాంత్)

ఓఆర్ఆర్ పరిధిలోని రైతులకు రైతు భరోసా నిధులు మంజూరు చేయడం హర్షణీయమైన విషయం.రంగారెడ్డి జిల్లాలో ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని 9 మండలాల రైతులకు రైతు భరోసా నిధులు ఇవ్వాలన్న డిమాండ్‌కు తగిన న్యాయం లభించింది.మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి నేతృత్వంలో రైతులతో కలిసి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి వినతిపత్రం అందజేశారు.రైతుల ఆందోళనల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. దీని ఫలితంగా ఓఆర్ఆర్ పరిధిలోని రైతులకు కూడా రైతు భరోసా నిధులు మంజూరు చేస్తామని అధికారికంగా ప్రకటించింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ %-%ఓఆర్ఆర్ పరిధిలోని రైతులకు రైతు భరోసా నిధులు మంజూరు కావడం రైతుల పోరాటానికి న్యాయం జరిగిన సంకేతం.ఇది ప్రభుత్వం రైతుల పట్ల ఉన్న శ్రద్ధకు నిదర్శనం అని తెలిపారు.

# యోగాలో ఉత్తమ అవార్డు గ్రహీత

ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు కాల్వ కుమార్-వంశీ టీవీ మార్డ్ ఆర్గనైజేషన్ వారిచే ఉత్తమ అవార్డుమన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని సుపరిచితుడు యోగాలో ఉత్తమ అవార్డు వంశీ టీవీ మార్డ్ ఆర్గనైజేషన్ వారు ఏర్పాటుచేసిన యోగ మహా కుంభ 2025 లో భాగంగా కాల్వ కుమార్ గోబల్ యోగ హెల్త్




ఐకాన్ అవార్డుకు ఎంపికయ్యారు. తన టీచర్ వృత్తి నుంచి వ్యక్తిత్వ వికాస శిక్షణలో భాగంగా ప్రతి క్లాసులో ప్రతి శేషన్ లో యోగాలో మెడిటేషన్ ప్రాధాన్యత గురించి చెప్పటంతో ఈ అవార్డు కు ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా వంశీ టీవీ మోడ్ ఆర్గనైజేషన్ వారికి ధన్యవాదాలు తెలుపుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా జీవించే హక్కు ఉందని ప్రతి వ్యక్తి రోజు ఒక గంట టీవీ సెల్ ఫోన్ దూరంగా పెట్టి శరీరానికి యోగ మనసుకు మెడిటేషన్ చేయటం అలవాటు చేసుకోవాలని తెలిపారు. అందులో భాగంగా తెలంగాణ ప్రభుత్వం పాఠశాలలో యోగా ధ్యానం తప్పనిసరి నిర్ణయం ప్రధాని మోడీ యావత్ భారత ప్రజలు యోగ డే ని జరుపుకునేలా ప్రోత్సహించడం హర్షించదగా విషయమని సంతోషాన్ని వ్యక్తం చేశారు.

మన సాక్షి
గొంతుక
బుధవారం 25 జూన్ 2025



## ఇబ్రహీంపట్నం నూతన సిఐ మహేందర్ రెడ్డి కిశుభాకాంక్షలు

ప్రముఖ సంఘ సేవకుడు బజారు బిక్షపతి


మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:

రంగారెడ్డి జిల్లా ఇబ్రాహీంపట్నం పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన మహేందర్ రెడ్డినీ ప్రముఖ సంఘ సేవకుడు బజారు భిక్షపతి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మహేందర్ రెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా భిక్షపతి మాట్లాడుతూ..సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ ఆదర్శవంతమైన పాత్ర పోషిస్తోందని కొనియాడారు. “పోలీస్ శాఖ సమాజంలో కీలకమైన స్థానాన్ని ఆకర్షిస్తూ, ప్రజలకు రక్షణ కవచంగా నిలుస్తోంది. ఇబ్రహీంపట్నం ప్రాంతంలో శాంతి, భద్రతలను మరింత బలోపేతం చేసి, ప్రజలకు అందుబాటులో ఉండే ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను అమలు చేయాలని” ఆయన సీఐని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘ సేవకులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొని, నూతన సీఐకి తమ సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సమావేశం స్థానిక పోలీస్ శాఖ, ప్రజల మధ్య సత్సంబంధాలకు బలాన్ని చేకూర్చిందని ఆయన అన్నారు.



## ఎమ్మెల్యే పల్లా ను పరామర్శించిన పల్లా వీరాభిమాని మహమ్మద్ యాకుబ్ పాషా

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:ఇటీవలే ప్రమాదవశాత్తు కింద పడి గాయపడిన జనగామ ఎమ్మెల్యే డా.గౌరవనీయులు పల్లా రాజేశ్వర్ రెడ్డి హాస్పిటల్‌లో చికిత్స పొంది హైదరాబాద్ లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా పల్లా వీరాభిమాని మహమ్మద్ యాకూబ్ పాషా,మహమ్మద్ ఆరిఫ్ లు మంగళవారం పల్లా నివాసానికి వెళ్లి వారిని పరామర్శించారు.అభిమాన నాయకులు దైవ సమానులు మా పల్లా రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా అందరి దేవుళ్ళను కోరుకుంటున్నట్టు వీరాభిమాని మహమ్మద్ యాకుబ్ పాషా తెలిపారు.వీరితోపాటు ఇమ్మడి జితేందర్ రెడ్డి పాల్గొన్నారు.




## పెంబర్తిలో ఎర్ర మందారాలు సినిమా షూటింగ్ ప్రారంభం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:మణికంఠ ఫిలింస్ బ్యానర్ పై నిర్మిస్తున్న ప్రొడక్షన్ నెంబర్ వన్ చిత్రం ఎర్ర మందారాలుసినిమా షూటింగ్ జనగామ జిల్లా పెంబర్తి గ్రామంలో మంగళవారం ప్రారంభమైంది.ప్రముఖ వైద్యులు, కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి,లయన్ మాజీ గవర్నర్ కన్న పరశురాములు పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్మాత,దర్శకులు వై.జగన్,యామంకి యుగేందర్ మాట్లాడుతూ ఎర్ర మందారాలు మూవీ సామాజిక నేపథ్యంలో నిర్మిస్తున్నామని,జనగామ జిల్లాలోని పలు ప్రాంతాల్లో సినిమా షూటింగ్ చేస్తున్నామని,అలాగే జనగామ లోకల్ లోని నటులకు అవకాశం కల్పిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మూల రవి,సిద్ధిలింగం, వీరయ్య,భాస్కర్, సుదీర్,వై.సుదన్, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.ఈ చిత్రంలో నటీనటులు రాజ్ కుమార్,సాహితి,శ్రీనివాస్,జి.కృష్ణ,అయిలా సోమనర్సింహచారి,గొలుసుల ఎల్లయ్య,దిగోజు శ్రీలక్ష్మీ, అంబాల శ్రీనివాస్ గౌడ్ నటిస్తున్నారు.డిఒపి పాండు,నిర్మాత వై.జగన్, కథ, మాటలు,దర్శకత్వంయామంకి యుగేందర్ వహిస్తున్నారు.

## రైతులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:రంగారెడ్డి జిల్లాలోని ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని 9 మండలాల రైతులకు రైతు భరోసా అందించాలని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) రైతులతో కలిసి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకు ఇటీవల వినతిపత్రం సమర్పించారు. ఈ విజ్ఞాపన మేరకు ఊరూరా రైతులకు అండగా బీఆర్ఎస్ చేపట్టిన ఉద్యమాలకు సానుకూలంగా స్పందించిన తెలంగాణ ప్రభుత్వం ఓ ఆర్ ఆర్ పరిధిలోని రైతులకు కూడా రైతు భరోసా నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చింది.ఈ సందర్భంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఓ ఆర్ ఆర్ రైతులకు, రైతు భరోసా నిధులు మంజూరు కావడం , చేసిన పోరాటానికి ఫలితం దక్కిందని సంతోషం వ్యక్తం చేశారు.




## విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం

మన సాక్షి గొంతుక న్యూస్/నర్మెట్ట:మాదక ద్రవ్యాల నిర్మూలనలో బాగంగా మహిళా అభివృద్ధి సంస్థ (పునరావాస కేంద్రం)ఆధ్వర్యంలో మండలంలోని వెల్దండ గ్రామ సెకండరీ పాఠశాలలో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు సమన్వయకర్త బాలకృష్ణ,లిఖిత మానసిక వైద్యుడు పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ వారి యొక్క అమూల్యమైన జీవితంపైన దృష్టి పెట్టాలని కోరారు.విద్యార్థులు అన్ని రకాల మత్తు మందులకు,మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని,బాగా చదువుకొని మంచి భవిష్యత్ ఏర్పరుచుకొని,శక్తివంతమైన భారతదేశాన్ని నిర్మించడములో భాగ్యస్వామ్యులు అవ్వాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న అందరితో నషా ముక్త భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బండ రాజు,మద్దూరి రాజేష్,విద్యార్థి,విద్యార్థినులు పాల్గొన్నారు.

## సెక్రటేరియట్ రైతు భరోసా సంబరాలలో కాంగ్రెస్ నాయకులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:సెక్రెటెరియేట్ రైతు భరోసా సంబరాలలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా నాయకులు రమాకాంత్ రెడ్డి, గుడ్డీ మల చంద్రయ్య, మార సురేష్, పండాల శీను, తదితరులు పాల్గొన్నారు.






## సోషల్ వాయిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:జనగామ జిల్లా కేంద్రంలోని స్థానిక ధర్మకంచలో గల జెడ్ పి హెచ్ ఎస్ బాయ్స్ హై స్కూల్లో సోషల్ వాయిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను మంగళంపల్లి రాజు అధ్యక్షతన జనగామ జిల్లా డీఈవో ప్రారంభించారు.ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ సోషల్ వాయిస్ ఫౌండేషన్ డ్రగ్స్ కి వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ఈ వాలీబాల్ టోర్నమెంట్ విజయవంతమై విద్యార్థుల్లో డ్రగ్స్ వాడకుండా అవగాహన కలగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా డిడబ్ల్యుఓ పాల్గొని విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలను వివరించారు.సోషల్ వాయిస్ ఫౌండేషన్ నిర్వహించిన వాలు బాల్ టోర్నమెంట్ మొదటి మ్యాచ్ డి ఇ ఓ టీం,విద్యార్థుల టీం ల మధ్యల జరగగా డీఈఓ టీం విజయం సాధించింది.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి వెంకట్ రెడ్డి, సోషల్ వాయిస్ ఫౌండేషన్ అధ్యక్షులు మంగళంపల్లి రాజు,సభ్యులు కౌశిక్,చిన్న,నల్ల రాహుల్,ప్రవీణ్,ఆసర్ల సుభాష్ నరసింహ,వెంపటి అజయ్, చిటుకుల అశోక్,దేశ్ పాండే సంస్థ ప్రతినిధులు చిన్న రాజేందర్ విద్యాశాఖ ఎస్ఓ శ్రీనివాస్,జెడ్ పి హెచ్ ఎస్ అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి లో ప్రతిభను కనుపరచిన విద్యార్థులకు బహుమతులు అందజేసిన డా. ఎస్.కె బిక్షపతి

మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:మంచాల మండలం గ్రామీణ ప్రాంతాలలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల పదవ తరగతి లో ఉన్నత మార్కులను సాధించిన ప్రతిభ గల విద్యార్థులకు, డా. యస్. కె. బిక్షపతి గత పది సంవత్సరాల నుండి పారితోషికాలు అంద జేస్తున్నారు. ఇందులో బాగంగా, గత ఏప్రిల్ లో ప్రతిభ కనపరచిన విద్యార్థులను మంగళవారం మండల కేంద్రంలో ఎంపీడీవో బాల శంకర్, ఎంఈఓ రాం దాస్ శాలువా తో సన్మానించి, కాలికులేటర్స్, నోటు బుక్స్, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ..మండలంలోని పేద విద్యార్థిగా విద్య నభ్యసించి, ఉన్నత స్థాయికి వచ్చిన డా. బిక్షపతి ని ఆదర్శం గా తీసుకోవాలని, విద్యార్థులకు సందేశమిచ్చారు. మండలం లో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలు మంచాల ( బాలికలు). తదనంతరం చెన్నారెడ్డి గూడ ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, సీఆర్ పి లు ఆర్గనైజర్ అశ్వల బాలరాజు ,జగదీష్ , విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అల్పాహారం అందజేత



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: జనగామ అమ్మ ఫౌండేషన్ ప్రతినిధి బింగి నరసింహులు పుట్టినరోజు సందర్భంగా జనగామ పట్టణంలోని యశ్వంతాపూర్ ఎల్లమ్మ టెంపుల్ వద్ద నిరాశ్రయులకు అనాధలకు అల్పాహారం అందించి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు మాట్లాడుతూ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో నిరంతరం అన్నదాన కార్యక్రమాలు,మొక్కలు నాటడం, రక్తదాన కార్యక్రమాల్లో యువతను భాగస్వాములను చేస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్న బింగి నరసింహులు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఇప్పుడున్న యువత కూడా ముందుకు రావాలని సామాజిక సేవా కార్యక్రమాల్లో నిరాశ్రయులకు అనాధలకు అండగా నిలవాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు.ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ప్రతినిధి పండుగ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్పాట్ అడ్మిషన్లకు ఈ నెల 30 వరకు గడువు పెంపు




మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్: మండలంలోని పెంబర్తి గ్రామంలోని స్టేషన్ ఘనపూర్‌బ్రాంచ్ కు చెందిన మహాత్మా జ్యోతిబా ఫూలే బీసీగురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లకుఈ నెల 24 నుంచి 30వ తేదీ వరకు పొడిగించినట్లుకళాశాల ప్రిన్సిపల్ డా.కె.భాగ్యలక్ష్మి తెలిపారు.ఎంపీసీ,ఎంపీసీఎస్, బీకాం సీఏ తదితర కోర్సులకుఇంటర్ పాస్ అయిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు.విద్యార్థినులకు హాస్టల్ సదుపాయం ఉందన్నారు.

## ఓఆర్ఆర్ పరిధిలో రైతులకు భరోసా నిధుల మంజూరు

మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం,జూన్ 24: (చిక్కిరి శ్రీకాంత్)ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని 9 మండలాల రైతులకు రైతు భరోసా నిధులు మంజూరు చేయడం హర్షణీయమైన విషయం. దీనివల్ల రాబోయే ఖరీఫ్ సీజన్‌కు ముందు రైతులకు ఆర్థికంగా ఉపశమనం లభిస్తుంది



సిహెచ్.యాదయ్య.మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ మరియు మాజీ ఎమ్మెల్యే కె.ఎల్.ఆర్ కృషి ఫలితంగా మహేశ్వరం మండల రైతులకు రైతు భరోసా నిధులు జమ కావడం గొప్ప విషయమని భావిస్తున్నాను.ఈ సందర్భంగా రైతుల తరపున రాష్ట్ర ప్రభుత్వానికి,ముఖ్యంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.సిహెచ్. యాదయ్య వైస్ చైర్మన్,మార్కెట్ కమిటీ, మహేశ్వరం.

# 10 లక్షల ప్రమాద బీమా సొమ్మును
# అందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



మన సాక్షి గొంతుక /మల్యాల ఉషోదయ మండల సమైక్య వాయుపుత్ర గ్రామ సంఘంలో శివ సాయి ఎస్ హెచ్ జి లో సభ్యురాలుగా ఉన్న ఆగంతపు రాజకుమారి గారు రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా వారి కుటుంబానికి 10 లక్షల రూపాయల బీమా సొమ్ము ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతుల మీదుగా అందజేయడం జరిగింది అదేవిధంగా వారికి సంబంధించిన లోన్ మొత్తం 1.89.202 రూపాయలు కూడా మాఫీ



కావడం జరిగింది. దానికి సంబంధించిన చెక్కును కూడా వారి కుటుంబ సభ్యులకు అందించారు.లిఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మల్లేశ్వరి, దార%శీ% ఆదిరెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు తిరుపతి, ముత్యాల రామలింగారెడ్డి, నేరెళ్ల సతీష్ రెడ్డి , మేక లక్ష్మణ్, కట్కం వినయ్ , నాగులపేట సంజీవ్, కొండపత్తిని అనిల్ , నక్క అనిల్, కట్కూరి ప్రశాంత్, వెంకటేష్ బండి రవి, దూడం రామాంజనేయులు , ముదాం మల్లేశం , కిషన్ రెడ్డి , కట్కూరు సురేష్, నరసింహారెడ్డి , కంటే అరుణ్ తదితరులు పాల్గొన్నారు





### హాలియా సబ్ ఇన్స్పెక్టర్ సాయి ప్రశాంత్ ని సన్మానించిన అనుముల యూత్ కాంగ్రెస్

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం హాలియా పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా విధులు నిర్వహిస్తున్న సాయి ప్రశాంత్ ని నేడు హాలియా పోలీస్ స్టేషన్ లో మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కరించిన అనుముల మండల యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలుఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షులు మల్ రెడ్డి భాను చందర్ రెడ్డి,నియోజకవర్గ జనరల్ సెక్రటరీ వసంత్ కుమార్, అనుముల మండల యూత్ అధ్యక్షులు కారెడ్ల నర్సింహ,%ఎ%ఎ% సెల్ అధ్యక్షులు యడవెల్లి రంజిత్,సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ సింగారపు నగేష్, జనరల్ సెక్రటరీ కట్టా రాకేష్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ అజ్జు, ఏమ్మెల్యే సోషల్ మీడియా టీమ్ పోలె మధుసూదన్, సురబి నరేందర్, సిగపట్ల మధు,తదితరులు పాల్గొన్నారు.




### రైతును మోసగిస్తున్న కాంగ్రెస్...
## ఓట్లకోసమే రైతుబంధు!

హైదరాబాద్, జూన్ 24(మన సాక్షి గొంతుక)తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రైతుల సమస్యలను మరిచిపోయిందని, ఇప్పుడు మాత్రం ఎన్నికల సమీపంలో రైతుబంధు ప్రకటించి ఓట్లకోసం డ్రామాలు ఆడుతోందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఉప్పల వెంకటేష్ తీవ్రంగా విమర్శించారు. "రైతుబంధు పథకం ఓట్లకోసం కాదు, పంటకాలంలో ఇచ్చినప్పుడు రైతుకి ఆశ్వాసం.ఇప్పుడు మాత్రం ఓట్లకు ముందు రావడం ఓ రాజకీయ హస్తకల్పిత నాటకం" అంటూ ఆయన మండిపడ్డారు.ఇది ప్రజాస్వామ్యాన్ని అవమానించే చర్య అని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రస్తుతం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రైతులకు మార్గదర్శకత్వం ఇస్తున్న ఉప్పల వెంకటేష్, తెరాస తరఫున రైతుల కోసం మళ్లీ ఉద్యమం అవసరమేనని, తాను క్షేత్రస్థాయిలో కదలికలు ప్రారంభిస్తానని స్పష్టం చేశారు.

# వ్యవసాయాన్ని పండుగగా మార్చాం!

## రైతు కోసం మన ప్రభుత్వం , భరోసా కోసం మన సంకల్పం"
## కేశంపేట మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి

**అల్వాల్ రైతు వేదిక వద్ద రైతుల సంబరాలు ఎం సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ ధ్వజమెత్తిన విమర్శలు**





కేశంపేట, జూన్ 24 మన సాక్షి గొంతుక):రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం ద్వారా రైతులకు నేరుగా మేలు చేకూరుతోంది. ఈ పథకం అమలులో భాగంగా, రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం అల్వాల్ గ్రామంలోని రైతు వేదిక వద్ద మంగళవారం రైతుల ఆధ్వర్యంలో విజయోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, ఈ పథకాన్ని అభినందించారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ"రైతు కోసం ఏ ప్రభుత్వం పట్టుదలతో పనిచేస్తేనే వ్యవసాయం పండుగ అవుతుంది. గతంలో రైతులకు వరి వేస్తే ఉరి అంటారు%ॐ% ఇప్పుడు మేము వరి కొనుగోలు చేసి, ప్రతి గింజకు న్యాయం చేస్తున్నాం. సన్న వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వడం మాకు గర్వకారణం," అన్నారు.అలాగే"ఎన్నికల సమయంలో వాగ్దానించినట్లే, రెండు లక్షల లోపు రుణాలను మాఫీ చేసి, 25 లక్షల మంది రైతులకు ఊరట కలిగించాం. రైతుల బాదరాలను గుర్తించి, వారి సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం. వ్యవసాయాన్ని దండగ అన్న పరిస్థితుల నుంచి పండగగా మార్చాం," అని తెలిపారు."పాత పాలన మురికివాడలా... కేసీఆర్ కుటుంబం మాత్రమే ధనవంతులైందే!"మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ ఘాటు విమర్శఈ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ,"కేసీఆర్ పాలన రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టింది. రూ.8 లక్షల కోట్ల అప్పులు చేసి, భూములు అమ్ముకుని తమ కుటుంబాలను ధనవంతుల్ని చేసుకున్నారు. హరీష్‌రావు మొయినాబాద్‌లో, కేటీఆర్ జన్వాడలో, కేసీఆర్ గజ్వేల్‌లో ఫామ్‌హౌసులు ఎలా కొనుగోలు చేశారో ప్రజలే అడుగుతున్నారు," అని విమర్శించారు.అలాగే%ॐ%"కాళేశ్వరం పేరిట లక్ష కోట్ల రూపాయలు దోచుకున్నారు. కానీ మేము రైతుల కోసం లక్షా నలభై వేల కోట్లు ఖర్చు చేశాం. కేసీఆర్ పదేళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పగలరా? రేవంత్ రెడ్డి వచ్చాక 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం," అని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శిరీష, సురేష్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఆనంద్, అనసూయ, గోపాల్, సుదర్శన్, రూప నాయక్, కిషన్ నాయక్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.





